
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక


ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 151 | శనివారం 26 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-







# 30న విజయవాడలో పేదలకు 'పట్టా'భిషేకం




## 24,057 మందికి ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వనున్న సీఎం చంద్రబాబు

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 26):**

విజయవాడలో రూ. 9,800 కోట్ల విలువైన భూమిలో 24,057 మందికి ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాలను సీఎం చంద్రబాబు ఈ నెల 30న ఇవ్వనున్నారు. ఇటీవల వైజాగ్‌లో కూడా వేలాది మందికి పట్టాల పంపిణీ తరహాలోనే విజయవాడలో కూడా పేదలకు లబ్ధి చేకూర్చాలని సీఎం నిర్ణయించారు. విజయవాడలో దశాబ్దాల క్రితం ఇచ్చిన ఎన్టీఆర్ పట్టాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వనున్నారు. ప్రతి ఎన్నికలోనూ విజయవాడలో ప్రధాన ఎన్నికల అజెండాగా మిగిలిపోతున్న ఇళ్ల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతోన్న కూటమి సర్కార్. ఇటీవలే విశాఖలో పండుగ వాతావరణంలో రూ. 8,874 కోట్ల విలువైన భూమిపై 28,445 కుటుంబాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరణ పట్టాలు

- మిగతా2లో

# 'సీమ'కు ఉద్యాన సిరులు..

**రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రణాళికతో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'**

**అక్టోబర్ 2న మదనపల్లెలో సీఎం, కేంద్ర ఆర్థిక మంత్రి చేతుల మీదుగా ప్రారంభం**

**కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలి: మంత్రి అచ్చెన్నాయుడు**



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 26):**

రాయలసీమను ప్రపంచస్థాయి ఉద్యాన కేంద్రంగా తీర్చిదిద్ది, రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్-- రైజింగ్ రాయలసీమ' కార్యక్రమాన్ని ప్రజాభాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సంబంధిత జిల్లా కలెక్టర్లతో మంత్రి మాట్లాడారు. సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 5 వరకు నిర్వహించే ప్రత్యేక ప్రజా అవగాహన కార్యక్రమాలను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులకు ప్రాజెక్టు లక్ష్యాలు, ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు. గాంధీ

- మిగతా2లో

# ఏపీలో మద్యం షాపులకు దరఖాస్తులు.. అక్టోబర్ 5న డ్రా

**అంకుశం ప్రతినిధిఅమరావతి : సెప్టెంబర్ 26**




ఏపీలో మద్యం దుకాణాల కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అక్టోబర్ 5న డ్రా తీసి, దుకాణాలు కేటాయిస్తామన్నారు. డిస్టిలరీ నుంచి దుకాణం వరకు పర్యవేక్షణ చేస్తామన్నారు. కల్తీ మద్యం తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని చూస్తే ఊరుకోబోమన్నారు. వైసీపీ పాలనలో మద్యం పాలసీలో అవినీతి జరిగిందని ఆరోపించారు. మద్యం రవాణా, అట్టపెట్టెల్లోనూ అవినీతి చేశారని పేర్కొన్నారు.

# పూర్ణాహుతితో వైభవంగా ముగిసిన పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు


**శాస్త్రోక్తంగా మహాపూర్ణాహుతి, శాంతి హోమం, కుంభప్రోక్షణ**



**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 26**



తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మూడు రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ అమ్మవారి పవిత్రోత్సవాలు శనివారం మహాపూర్ణాహుతితో వైభవంగా ముగిశాయి. పవిత్రోత్సవాల చివరి రోజైన శనివారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆగమోక్తంగా నిర్వహించారు. ఉదయం 10.40 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శాస్త్రోక్తంగా మహాపూర్ణాహుతి, శాంతి హోమం, కుంభప్రోక్షణ, నివేదన తదితర కార్యక్రమాలు నిర్వహించారు.



## భక్తిభావంతో చక్రస్నానం

మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శ్రీకృష్ణ స్వామి ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారితో పాటు శ్రీకృష్ణస్వామివారు, శ్రీసుందరరాజస్వామివారు, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌కు శాస్త్రోక్తంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. అనంతరం శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌ను పల్లకీపై మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా పద్మపుష్కరిణి వద్దకు తీసుకెళ్లి శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు.

## మాడ వీధుల్లో అమ్మవారి వైభవోత్సవం

సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీకృష్ణస్వామివారు, శ్రీసుందరరాజస్వామివారు, శ్రీ పద్మావతి అమ్మవారు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. పవిత్రోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో అలరారగా, అమ్మవారి అనుగ్రహాన్ని పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, జేఈవో డా. ఎ. శరత్, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు శ్రీ బాబు స్వామి, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్లు మునిచెంగ్రాయలు, రమేష్, సురేష్, శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చలపతి, లక్ష్మీకాంతం, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# ఏఐ ఆధారిత జీఎస్టీ.. ఏపీ మోడల్ అద్భుతం

**యథాతథంగా మా రాష్ట్రంలోనూ అమలు చేస్తాం**

**ఆసక్తి ప్రదర్శించిన ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం**

**(అంకుశం, అమరావతి, సెప్టెంబరు 26):**

జీఎస్టీ అమలును సమర్థవంతంగా నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ అమలు చేస్తున్న కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ఆధారిత ఎండ్ టు ఎండ్ ట్యాక్స్ సొల్యూషన్స్ విధానం దేశంలోని పలు రాష్ట్రాలను ఆకట్టుకుంటోంది. ఈ విధానాన్ని తమ రాష్ట్రాల్లోనూ అమలు చేయడానికి ఆయా రాష్ట్రాలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఇందులో భాగంగా పలు రాష్ట్రాలకు చెందిన పన్నుల శాఖ ప్రతినిధుల బృందం ఏపీ వాణిజ్య పన్నుల శాఖ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత జీఎస్టీ విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కూడా తమ రాష్ట్రంలో ఏపీ మోడల్‌ను అమలు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేస్తోంది. దీనికోసం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర పన్నుల శాఖకు చెందిన ప్రతినిధి బందం ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖను సందర్శించి ఆ శాఖ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత జీఎస్టీ మోడల్‌ను అధ్యయనం చేస్తోంది. ఛత్తీస్‌గఢ్ ఐఆర్ఎస్ ప్రత్యేక కమిషనర్ తరన్నుమ్ వర్మ నేతత్వంలో జాయింట్ కమిషనర్ నరేంద్ర వర్మ, డిప్యూటీ కమిషనర్లు హేమంత్ సిన్హా, ప్రకాశ్ గుప్టే, అసిస్టెంట్ కమిషనర్ పూర్వ గుప్తీ, సిస్టమ్ అనలిస్ట్ రిధిమా శర్మ లతో కూడిన ప్రత్యేక బందం మూడు రోజుల పాటు ఏపీలో అధ్యయనం చేసింది. ఈ బందానికి రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ చీఫ్ కమీషనర్ బాబు ఏ సాదర స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత జీఎస్టీ ప్రత్యేకతల గురించి వారికి వివరించారు. మూడు రోజుల పాటు ఈ బందం ఐటీ, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, లీగల్ ఏఐ, కేస్ మేనేజ్మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్, పన్ను ఎగవేతల నిరోధక వ్యవస్థ, ఆదాయ వద్ధి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, సాంకేతికత ఆధారిత క్షేత్రస్థాయి కార్యకలాపాల వంటి అంశాలపై చర్చలు జరపడంతో పాటు వాటిని అధ్యయనం చేశారు. తొలిరోజు ఐటీ, డీఏసీ విభాగంలో వాణిజ్య పన్నుల శాఖ అమలు చేస్తున్న ఐటీ, డేటా అనలిటిక్స్, ఏఐ కార్యక్రమాలపై ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బందానికి అవగాహన కల్పించారు. లీగల్ విభాగంలో ఆధ్వర్యంలో కేస్ మేనేజ్మెంట్, లిటిగేషన్ ట్రాకింగ్ న్యాయపరమైన కేసుల నిర్వహణలో ఏఐ వినయోగంపై సోదాహరణంగా వివరించారు. రెండవ రోజు ఎన్‌ఫోర్స్‌మెంట్, పన్ను ఎగవేత నిరోధక చర్యలు, ఆదాయ ధోరణులు, ఆదాయ వద్ధి వ్యూహాలు, సెంట్రల్ రిజిస్ట్రేషన్ యూనిట్ (సీఆర్‌యూ) పనితీరుపై ప్రతినిధి బందానికి వివరించారు. క్షేత్రస్థాయి పర్యటనలు, వాహనాల తనిఖీల కోసం రూపొందించిన మొబైల్ అప్లికేషన్లను, వాటి పనితీరు గురించి వివరించారు. జీఎస్టీ నిర్వహణలో

- మిగతా2లో



## లబ్ధిదారులకు వైద్య సహాయ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 26:** నిరుపేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అనపర్తి మండలం రామవరంలో అనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన 84 మంది లబ్ధిదారులకు వైద్య సహాయ నిమిత్తం రూ.43 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు అనపర్తి నియోజకవర్గం లో 608 మంది లబ్ధిదారులకు రూ.5 కోట్ల 10 లక్షల మేర లబ్ధి చేకూర్చడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్యకుమారి, జనసేన పార్టీ నేత రావాడ నాగు, అనపర్తి నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు పోతంశెట్టి సుభాషిణి, ఇంకా పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పీజీ నీట్‌లో 2021 ర్యాంకు సాధించిన కోనపల్లి గ్రీష్మ రెడ్డికి అభినందనల వెల్లువ

**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:26:** ఆల్ ఇండియా పీజీ నీట్ పరీక్షల్లో 2021వ ర్యాంకు సాధించి డాక్టర్ కోనపల్లి గ్రీష్మ రెడ్డి ప్రతిభ చాటారు.జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, విద్యావేత్తలు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించిన గ్రీష్మ రెడ్డి భవిష్యత్తులో వైద్య రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు ఆకాంక్షించారు.పట్టుదల,క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని ఆమె విజయం విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.గ్రీష్మ రెడ్డి తండ్రి కోనపల్లి రఘునాథ్ రెడ్డి జడ్పీ హైస్కూల్,కె.ఎన్. పాలెంలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.తల్లి సుజని గృహిణి,విద్యకు ప్రాధాన్యతనిస్తూ కుమార్తెను ప్రోత్సహించిన తల్లిదండ్రుల సహకారం కూడా ఆమె విజయానికి తోడ్పడిందని కుటుంబ సభ్యులు తెలిపారు.గ్రీష్మ రెడ్డి తమ్ముడు జస్వంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ట్రిపుల్ ఐటీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.ఒకే కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉన్నత విద్యలో రాణిస్తుండటంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఆల్ ఇండియా స్థాయిలో పీజీ నీట్‌లో 2021వ ర్యాంకు సాధించిన డాక్టర్ గ్రీష్మ రెడ్డిని పలువురు అభినందిస్తూ,ఆమె మరిన్ని విజయాలు సాధించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.



## ధర్మవరం యువత కు ఉచిత శిక్షణ కార్యక్రమం

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 26** ధర్మవరం యువతకు ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ ఉద్యోగాల కోసం అందించనున్న ఉచిత శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశాను. సంస్కృతి సేవా సమితి, ఎస్వీ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం 100 మంది యువతను ఎంపిక చేసి ఉచిత శిక్షణ అందించనున్నాం. అక్టోబర్ 15 న మాజీ రాష్ట్రపతి డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా ఈ శిక్షణ కార్యక్రమం కోసం ఎంపిక కార్యక్రమం నిర్వహించనున్నాము. ఆసక్తి, అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, దేశ రక్షణలో భాగస్వాములు కావాలని కోరుతున్నాను.

## ధర్మవరం చెరువును అద్భుతమైనదిగా అభివృద్ధి చేస్తాం!

**మంత్రి సత్య కుమార్ యాదవ్**

**ప్రకృతి ధర్మవరానికి అందించిన వరం.. ధర్మవరం చెరువు**



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 26** ఒడియార్ నిర్మించిన చెరువుకు ఆధునిక హంగులు.. అద్భుతమైన లేక్‌ఇంట్గా తీర్చిదిద్దుతాంలిఅని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు ధర్మవరం ఎన్ డి ఏ కార్యాలయం లో ధర్మవరం చెరువు అభివృద్ధి విషయమై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఆక్రమణలు, మురుగునీటి నుంచి చెరువుకు విముక్తి విముక్తి కల్పించి లేకంట్గా చేసి ధర్మవరం చెరువుకు పూర్వ వైభవం తెస్తాంలిఅని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఇంట్లో చెత్త ఇవ్వండి.... కిరాణా సరుకులు తీసుకెళ్లండి.

**ఎంపీడీవో సాల్మన్ రాజు ప్రజలకు పిలుపు**

**బుక్కరాయ సముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 26** ఇంట్లో చెత్తను ఇచ్చి కిరాణా సరుకులు తీసుకెళ్లాలని ఎంపీడీవో సల్మాన్ రాజు ప్రజలకు సూచించారు. శనివారం ఉదయం రెడ్డి పల్లి పంచాయతీ లోని అమ్మవారి పేట గ్రామం లో స్వచ్ఛ రథం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వం తీసుకొని వచ్చిన దసరా ధమాకా ఆఫర్ గురుంచి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు ఎవరైనా 10 కేజీల కంటే ఎక్కువ పొడి చెత్త స్వచ్ఛ రథం కు అందిస్తే వారికి ఆ పొడి చెత్త విలువ చేసే వస్తువులు ఇవ్వడం తో పాటు ఒక కూపన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.అంతే కాకా దసరా పండుగ సందర్భంగా లక్కీ డిప్ ద్వారా 3 విజేతలను ఎంపిక చేసిన వారికి ఉచితంగా బహుమతులు అందిస్తామన్నారు. ప్రజలకు దసరా ధమాకా పై ప్రజలకు అవగాహనా కల్పించారు. గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యం మన్నారు

## 30న విజయవాడలో పేదలకు 'పట్టా'భిషేకం

-మొదటిపేజీ తరువాయి

అందించిన సీఎం చంద్రబాబు. ఒక్కో కుటుంబానికి రమారమి రూ. 40--45 లక్షలకు వరకు లబ్ధి చేకూర్చేలా ఇళ్ల పట్టాల క్రమబద్ధీకరణ పట్టాలు అందించనున్న ముఖ్యమంత్రి. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు, కృష్ణా జిల్లా పరిధిలోని గన్నవరం నియోజవర్గం పరిధిలోని మొత్తం 8 నియోజకవర్గాల్లోని 15 మండలాల్లో సంపూర్ణ హక్కులతో క్రమబద్ధీకరణ పట్టాలను అందించనున్న ముఖ్యమంత్రి. విజయవాడ తూర్పు, విజయవాడ పశ్చిమం, విజయవాడ సెంట్రల్, గన్నవరం, జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లోని లబ్దిదారులకు క్రమబద్ధీకరణ పట్టాల అందజేత. సంపూర్ణ హక్కులు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం పంపిణీ చేయబోతోన్న పట్టాల ద్వారా బీసీలు 12093, ఓసీలు 6130, ఎస్సీలు 4546, ముస్లిం బీసీలు 955, ఎస్టీలు 333 కుటుంబాలకు లబ్ది. నియోజకవర్గాల వారీగా లబ్దిదారుల సంఖ్యను పరిశీలిస్తే.. విజయవాడ (తూర్పు)లో 7,990 మంది, విజయవాడ (పశ్చిమం) 7,465, విజయవాడ (సెంట్రల్) 5,815, గన్నవరం 602, జగ్గయ్యపేట 1,135, మైలవరం 981, నందిగామ 54, తిరువూరులో 15 మందికి లబ్ధి చేకూరనుంది.

## ఏఐ ఆధారిత జీఎస్టీ.. ఏపీ మోడల్ అద్భుతం

-మొదటిపేజీ తరువాయి

ఏఐని ఎండ్ టు ఎండ్ విధానంగా ఏపీ అమలు చేస్తున్న తీరును, రిస్క్ ఆధారిత కేసుల ఎంపిక, దర్యాప్తు, ముసాయిదాల తయారీ వంటి అంశలను ఒకే సమగ్ర విధానంలో అనుసంధానం చేసి అమలు చేస్తున్న తీరును ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బందం ప్రశంసించింది. పన్నుల నిర్వహణలో ఏఐ వినియోగంవల్ల కలిగే ప్రస్తుత ప్రయోజనాలు, బవిష్యత్తు అవకాశాలపై రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులు విస్తతంగా చర్చించి అభిప్రాయలను పంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ వాణిజ్యపన్నుల శాఖ అభివద్ధి చేసిన ఏఐ ట్యాక్స్ సొల్యూషన్స్‌ను తమ రాష్ట్రంలో యథాతథంగా అమలు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బంధం తెలిపింది. దీనికి కావాల్సిన శిక్షణ, సామర్థ్య నిర్మాణంలో ఏపీ సహకారం కావాలని కోరింది.

## 'సీమ'కు ఉద్యాన సిరులు..

-మొదటిపేజీ తరువాయి

జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా అక్టోబర్ 2న మదనపల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి చేతుల మీదుగా సమగ్ర ఉద్యాన అభివద్ధి ప్రాజెక్టు (ఐహెచ్‌డీపీ) ప్రారంభం కానుందని మంత్రి తెలిపారు. ప్రధాన కార్యక్రమంతోపాటు 201 క్లస్టర్లలో ఏకకాలంలో మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే)లో ప్రత్యక్ష ప్రసారం, జిల్లా కేంద్రాల్లో ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లా నుంచి ఎంపిక చేసిన ఒక మహిళా రైతు తన జిల్లా ఉద్యాన పంటలతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన పండ్ల బుట్టను ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రికి సమర్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ఉద్యాన రంగాన్ని కీలకంగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు ఐహెచ్‌డీపీ కార్యరూపమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలతోపాటు ప్రకాశం, మార్కాపురం కలిపి మొత్తం 10 జిల్లాల్లో 201 ఉద్యాన క్లస్టర్లను అభివద్ధి చేయనున్నట్లు వివరించారు. తక్కువ నీటితో అధిక విలువ కలిగిన పంటల సాగు, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల వైవిధ్యం, సూక్ష్మ సేద్యం విస్తరణ, రైతులకు మెరుగైన ధరలు కల్పించడం ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాలని చెప్పారు. నీటి వనరుల నుంచి ఎగుమతుల వరకు అన్ని వ్యవస్థలను ఒకే సమగ్ర ప్రణాళికలో అనుసంధానం చేస్తూ సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడులను సమీకరించేలా ప్రాజెక్టును రూపొందించినట్లు మంత్రి తెలిపారు.

## 'సర్' నోటీసులు.. అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత విచారణకు రానక్కర్లేదు

**ఢిల్లీ:** సర్ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. అంతర్గత విబేధాలు బయటపడిన తర్వాత తొలిసారి జరిగిన భేటీకి సీఈసీ జ్ఞానేశ్‌కుమార్, ఈసీలు సందు, జోషి హాజరయ్యారు. 'సర్'పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయాలు తీసుకుంది. 'సర్'లో అభ్యంతరాలపై నవంబర్ 30 వరకు గడువు పొడిగించింది. నోటీసులు అందుకున్నవారు బీఎల్‌వోను కలవక్కర్లేదని.. బీఎల్‌వోలే ఓటర్లక ఇళ్లకు వస్తారని ఈసీ తెలిపింది. ఎస్ఐఆర్‌లో నోటీసు వచ్చిన వారికి బీఎల్‌వోలు ఇంటికి వచ్చి డాక్యుమెంట్లు తీసుకొని ఈసీఐనెట్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈఆర్వో కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. అసాధారణ పరిస్థితుల్లోనే ఆన్‌లైన్ హియరింగ్. కుటుంబ సభ్యుడు కూడా హాజరు కావచ్చు. రాత్రి షెల్టర్లు, కార్మికులు, పేదలు, నిరాశ్రయుల కోసం డీఈవోలు సహాయ కేంద్రాలు, స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి" అని సీఈసీ పేర్కొన్నారు. "ఎస్ఐఆర్ ఫామ్-6 డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించింది. ఎస్ఐఆర్ కాకుండా ఇతర సమయాల్లో సాధారణ నియమాల ప్రకారం ఫామ్‌లు వాడాలి. ఈసీఐనెట్‌ను సీనియర్ డీఈసీ అధ్యక్షతన కమిటీ సమీక్షిస్తుంది. కొత్త ఐటీ మాడ్యూళ్లు కమిటీ ఆఫ్ ఆఫీసర్స్ ద్వారా ఆమోదం తీసుకోవాలి. ఢిల్లీ క్లెయిమ్స్, అబ్జెక్షన్లు 30 అక్టోబర్ 2026 వరకు, డిస్పోజల్ 30 నవంబర్ 2026 వరకు పొడిగింపు. మహారాష్ట్రలో క్లెయిమ్స్ 12 అక్టోబర్ 2026 వరకు, డిస్పోజల్ 10 నవంబర్ 2026 వరకు పొడిగిస్తున్నాం" అని సీఈసీ తెలిపారు. ఎస్ఐఆర్ 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పూర్తయింది. ఓటర్లు, యువకులు కంటిన్యుయస్ అప్‌డేషన్ ద్వారా పేరు చేర్చుకోవచ్చు. ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించాలని సీఈవోలకు ఈసీ ఆదేశించింది. కమిషన్ సమావేశాలకు ముందుగా అజెండా, తర్వాత మినిట్స్ జారీ చేయాలి. అధికారుల ఏపీఏఆర్‌లు ప్రతి సంవత్సరం డిసెంబర్ 31లోపు పూర్తి చేయాలి. విదేశీ పర్యటనలకు కమిషన్ అనుమతి తప్పనిసరి" అని సీఈసీ స్పష్టం చేశారు.

## పార్లమెంట్‌లో ఎస్సీ, ఎస్టీ ఎంపీలకు మరింత సమయం ఇవ్వండి

పార్లమెంట్‌లో ఎస్సీ, ఎస్టీ ఎంపీల గళానికి మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కేంద్ర మంత్రి, ఎన్డీఏ మిత్రపక్ష నేత జితన్ రామ్ మాంజీ ఒక లేఖ రాశారు. పార్లమెంట్‌లో అత్యంత కీలకమైన బిల్లులపై చర్చ జరిగే తరుణంలో, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలకు సభలో మాట్లాడేందుకు మరికొంత అదనపు సమయం కేటాయించాలని ఆయన ఆ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ఎన్డీఏ ఎంపీలతో నిర్వహించిన ఒక సమావేశంలో ఈ ప్రధానాంశం చర్చకు వచ్చినట్లు మాంజీ వెల్లడించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎంపీ గజేంద్ర సింగ్ పటేల్ ఈ ప్రస్తావన తెచ్చారని తెలిపారు. తమ సామాజిక వర్గానికి చెందిన ప్రత్యేక సమస్యలు, అంశాలను సభలో వివరంగా ప్రస్తావించేందుకు ఎస్సీ, ఎస్టీ ఎంపీలకు తగినంత సమయం అవసరమని పటేల్ కోరినట్లు మాంజీ తన లేఖలో ప్రస్తావించారు. ఎంపీ గజేంద్ర సింగ్ పటేల్ చేసిన ఈ అభ్యర్థనను సీరియస్‌గా పరిగణించి, తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు అవసరమైతే తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన స్పీకర్‌ను కోరారు. మరోవైపు, సభలో తమకు అసలు సమయమే కేటాయించడం లేదని తాము అనడం లేదని.. తమ వర్గాల సమస్యలపై మరింత లోతుగా చర్చించేందుకు కేటాయించిన సమయాన్ని మరింత పెంచాలని మాత్రమే కోరుతున్నట్లు ఎంపీ పటేల్ గతంలో ఒక మీడియాతో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

## నాగాలాండ్‌లో కల్తీ మద్యం కలకలం

నాగాలాండ్‌లో కల్తీ మద్యం అనుమానిత ఘటనలు కలకలం రేపుతున్నాయి. రెండు రోజుల్లో మద్యం సేవించిన తర్వాత 19 మంది ప్రాణాలు కోల్పోయారు. మొకోక్‌చుంగ్ జిల్లాలో 8 మంది, ట్యూన్‌సాంగ్ జిల్లాలో 11 మంది మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ ఐ.బంగ్‌లాంగ్ చాంగ్ నేతృత్వంలో ఈ బృందం పనిచేయనుంది. అనుమానిత కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చింది? దాని సరఫరా వెనుక ఎవరున్నారు? అనే అంశాలను సిట్ దర్యాప్తు చేస్తోంది. మద్యం నమూనాలను ఫోరెన్సిక్ పరీక్షల కోసం గువాహటికి పంపించారు. మరణాలకు అసలు కారణం ఏంటో పరీక్షల తర్వాత స్పష్టమవుతుందని పోలీసులు తెలిపారు. కొన్ని ఆధారాలు లభించాయని, అయితే దర్యాప్తు ప్రారంభ దశలో ఉన్నందున వివరాలు వెల్లడించలేమని సీనియర్ ఎస్పీ వెసుప్రా కెజో తెలిపారు. మరణాల నేపథ్యంలో పోలీసులు పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 19 మందిని అరెస్టు చేశారు. దాదాపు 3 వేల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. గుర్తుతెలియని, లేబుల్ లేని లేదా అనుమానిత అక్రమ మద్యాన్ని తాగవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. మద్యం తాగిన తర్వాత తల

## ఎన్.ఎస్ గేట్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ....

**విద్యుత్ శాఖ సిజిఎం సంపత్ కుమార్ ఎమ్మెల్యే సునీత రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు అందజేశారు.**



**అంకుశం న్యూస్,చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్:26** రైతులకు అవసరం మేర విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు రాజకీయాలకు అతీతంగా అందజేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. చెన్నేకొత్తపల్లి మండలం, నాగసముద్రం గేట్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో శనివారం విద్యుత్ శాఖ సిజిఎం సంపత్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే పరిటాల సునీత రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు అందజేశారు. మొత్తం 25 మంది రైతులకు ఈ ట్రాన్స్ ఫార్మర్లు అందాయి. రామగిరి మండల రైతులకు 20 ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేశామని, ఒకటి రెండు రోజుల్లో కనగానపల్లి మండల రైతులకు కూడా 25 ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తామని, విద్యుత్ సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు అందజేసినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ సీజీఎం సంపత్ కుమార్ మన అనంతపురం జిల్లా వాసి కావడం సంతోషకరమని, జిల్లా పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న ఆయన ఎప్పుడు అడిగినా ట్రాన్స్ఫార్మర్ల మంజూరుపై సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. నియోజకవర్గానికి ప్రస్తుతం 300 ట్రాన్స్ఫార్మర్లు అవసరమని, అలాగే వేపకుంట, ఆలమూరు, దాదులూరు, న్యామద్దల వంటి ప్రాంతాలలో నాలుగు కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీజీఎంను కోరారు. కాంట్రాక్టర్ల ద్వారా విద్యుత్ స్తంభాలు నాటినప్పటికీ లైనింగ్ పనులు సరిగా జరగడం లేదన్నారు. దీనిపై విద్యుత్ శాఖ సీజీఎం సంపత్ కుమార్ స్పందిస్తూ.ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు రాబోయే డిసెంబర్ నెల లోపు నియోజకవర్గానికి 300 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అందజేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

## పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవే నా ధ్యేయం: జెడ్పీటీసీ పసుపుల హేమావతి ఆదినారాయణ

**రాప్తాడు, అంకుశం న్యూస్ సెప్టెంబర్ 26** రాప్తాడు మండల జిల్లా పరిషత్ ప్రాంతీయ నియోజకవర్గ (జడ్పీటీసీ) సభ్యురాలిగా పసుపుల హేమావతి ఐదేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. పసుపుల హేమావతి మాట్లాడుతూ... తనకు ఈ ఉన్నతమైన అవకాశాన్ని కల్పించిన మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, తన గెలుపునకు నిరంతరం సహకరించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అలాగే తనకు నిరంతరం తోడుగా నిలిచిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తనను ఆదరించి గెలిపించిన రాప్తాడు మండల ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పదవి అనేది కేవలం ప్రజలకు సేవ చేయడానికి దక్కిన బాధ్యత మాత్రమేనని, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజలకు దూరం కాబోనని మాజీ జెడ్పిటిసి హేమావతి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఎల్లప్పుడూ మండల ప్రజల మధ్యనే ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. గత ఐదేళ్లుగా ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తన పదవీకాలంలో పూర్తి స్థాయిలో సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు.



## ఎర్రగుంట్లపల్లి బీటీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:26:** కదిరి పట్టణం 35వ వార్డు ఎర్రగుంట్లపల్లిలో రూ.1.24 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన బీటీ రోడ్డును కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎర్రగుంట్లపల్లి ప్రాంతంలోని రహదారి సమస్యను పట్టించుకోకుండా అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు.ఎవరిపై వివక్ష లేకుండా,ప్రాంతం,కులం,మతం చూడకుండా ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ విధానం అని స్పష్టం చేశారు.అదేవిధంగా కదిరి పట్టణంలో రోడ్డు విస్తరణ కార్యక్రమం జరగడం ఖాయమని,ఎన్నికలు వస్తున్నాయని అభివృద్ధి కార్యక్రమాలకు భయపడేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇక్బాల్ రోడ్డు,చౌక్ ప్రాంతం,తేరు వీధి తదితర ప్రధాన ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ చేపడతామని తెలిపారు.రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయే వారికి చట్టబద్ధంగా పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుని,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎన్నికలు వస్తున్నాయని అభివృద్ధిని ఆపేది లేదు ప్రజల భవిష్యత్తు కోసం అవసరమైన పనులను పూర్తి చేసి తీరుతాం.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కూటమి అభ్యర్థులను గెలిపించి,కదిరి పట్టణం మరియు నియోజకవర్గ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరుదైన వ్యాధుల బారిన పడుతున్న చిన్నారులను ప్రభుత్వాలే ఆదుకోవాలి

స్పైనల్ మస్కులర్ ఆట్రోఫీ డచ్నే మస్కులర్ డిస్ట్రఫీ వ్యాధుల చికిత్స కై ఫాస్ట్ ట్రాక్ విధానం అమలు చేయాలి

వెంటనే స్పందించాలని ప్రధాని నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రికి లేఖలు

ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి



**అంకుశం ఈ ఉరవకొండ సెప్టెంబర్ 26 :** ఈ మధ్యకాలములో అరుదైన వ్యాధులతో బాధపడుతున్న రోగుల గురించి,ఆ వ్యాధి చికిత్సల గురించి, దానికయ్యే కోట్లాది రూపాయల ఖర్చు గురించి సోషియల్ మీడియాలో పోస్టులను తరచూ చూస్తూన్నామని,ముఖ్యంగా స్పైనల్ మస్కులర్ ఆట్రోఫీ డచ్నే మస్కులర్ డిస్ట్రపీ వ్యాధులబారిన పడుతున్న చిన్నారుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని, బారినపడిన వారి చికిత్సకు 16 కోట్ల రూపాయలు, బారినపడిన వారి చికిత్సకు 25 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంటే అంతటి మొత్తాన్ని పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎలా భరిస్తాయో ప్రభుత్వాలు ఆలోచించాలని ఎమ్మెల్సీ వై శివరామరెడ్డి ప్రశ్నించారు. ఈ విషయమై శనివారం ఉరవకొండ నియోజకవర్గం కొనకొండ్ల గ్రామంలోని తన కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ అరుదైన వ్యాధులబారిన పడినవారికి చికిత్స అందించేందుకు కుడా సమయం చాలా తక్కువగా ఉండటముతో వారు చికిత్సకు అయ్యే ఖర్చుకోసం సోషియల్ మీడియాలో పోస్టు పెట్టి రూపాయి రూపాయి పోగుచేసేలోపే ఆ వ్యాధిబారిన పడినవారు మరణిస్తున్నారని, సాంకేతికత ఇంతగా అభివృద్ధి చెందినా ఈ వ్యాధిని గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందించేందుకు ప్రభుత్వ వైద్య విధానములో సరైన మార్గదర్శకాలు లేకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ వ్యాధుల బారిన పడినవారి వివరాలు ప్రభుత్వము సైతం సోషియల్ మీడియాలో పోస్టులను చూసి తెలుసుకోవాల్సిన పరిస్థితి చాలా సిగ్గుచేటని విమర్శించారు. భారతదేశంలో కేరళ ప్రభుత్వం అరుదైన వ్యాధులతో బాధపడుతున్న చిన్నారుల కోసం అనే ఒక సహాయకర్యక్రమం చేపట్టడం నిజంగా అభినందనీయమని, ఇలాంటి పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే ఎంతో మంది చిన్నారుల ప్రాణాలు కాపాడబడతాయని, డబ్బు లేక చికిత్సకు దూరమవుతున్న కుటుంబాలకు ఇది ఒక పెద్ద ఆశాకిరణంగా మారుతుందని తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాను సూచించిన చర్యలను తీసుకొంటే చిన్నారుల ప్రాణాలు కాపాడటానికి వీలుంటుందనే సదుద్దేశంతో తాను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి,కేంద్ర ఆరోగ్య శాఖ సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రులకు లేఖలు రాయడం జరిగిందని తెలిపారు.

ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి యొక్క వివరాలు నమోదు చెయ్యుటకు ఒక స్పెషల్ ఫాస్ట్ ట్రాక్ విధానం అందించాలి. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ అరుదైన వ్యాధుల గురించి అవగాహనాకార్యక్రమాలు చేపట్టి వైద్యులను సమాయత్తం చెయ్యాలి, వ్యాధిని గుర్తించగానే చికిత్సను అందించి ఆసుపత్రుల వివరాలు తెలియజేయాలి,వ్యాధి నిర్ధారణ కాగానే ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దలు మరియు అధికారులకు నేరుగా సదరు వివరాలు తెలిసేలా మరియు దానికి అయ్యే ఖర్చు భరించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలను క్రమం తప్పక మానిటర్ చేసేలా ఆన్లైన్ ఫాస్ట్ ట్రాక్ సిస్టం ఉండాలి. చికిత్సను అందించే ఆసుపత్రికి వివరాలు తెలిపి సదరు చికిత్సకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని ఆసుపత్రి వారికి (లెటర్ అఫ్ సర్టిఫికేట్) ఎటువంటి ఆలస్యానికి అవకాశం లేకుండా అందించాలి, ఆసుపత్రివారు వెంటనే చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టేలా ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి. వ్యాధిని గుర్తించినవెంటనే వేగంగా స్పందించడం, సరైన వైద్యమందించి వారి ప్రాణాలను కాపాడటం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా ఉండాలి, ఎందుకంటే ప్రతి చిన్నారి ప్రాణం అమూల్యమే అని ఎమ్మెల్సీ వై శివరామరెడ్డి తనదైన శైలిలో తెలియజేశారు.

# అభివృద్ధిలో చరిత్ర సృష్టించింది.. తిరగ రాస్తున్నది తెలుగుదేశమే : ఎమ్మెల్యే కాలవ.





### రాయదుర్గంలో రూ.46 కోట్లతో రైల్వే వంతెన పనులు ప్రారంభం

**అంకుశం న్యూస్ రాయదుర్గం రిపోర్టర్ సెప్టెంబర్ 26** రాయదుర్గం అభివృద్ధి చరిత్రలో ఈరోజు మరో కీలక మైలురాయిని అధిగమించబోతున్నామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అభివృద్ధిలో చరిత్ర సృష్టించింది తెలుగుదేశం పార్టీనేనని, నేడు అదే చరిత్రను తిరగరాస్తున్నది తామేనని ఆయన స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలో రూ.46 కోట్ల వ్యయంతో నూతన రైల్వే వంతెన నిర్మాణం పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2014--19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి బలమైన పునాది పడిందన్నారు. ప్రధాన రహదారి విస్తరణతో రాయదుర్గం పట్టణ ప్రగతికి శ్రీకారం చుట్టడంతో పాటు, రెండు రైల్వే వంతెనల నిర్మాణానికి అప్పట్లోనే చర్యలు చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాలతో పోలిస్తే రాయదుర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికంగా నిధులు కేటాయించడంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వాటిలో కొన్ని పనులు అప్పట్లోనే పూర్తికాగా, మరికొన్ని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్ధంతరంగా నిలిచిపోయాయని ఆరోపించారు. ముఖ్యంగా అనంతపురం--రాయదుర్గం రహదారి మధ్య నిలిచిపోయిన రైల్వే వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి అధికారులు రూ.46 కోట్ల నిధులు అవసరమని అంచనాలు రూపొందించారన్నారు. తరువాత ఆ నిధులను ఎలా సమకూర్చాలన్నది సమస్యగా మారిందన్నారు. రైల్వే వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులను కోరామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసి ప్రజలు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న ఈ పెండింగ్ పనిని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. సీఎం. చంద్రబాబు కూడా ఈ పనికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, తప్పనిసరిగా పూర్తి చేయాలని జాతీయ రహదారుల విభాగానికి సిఫార్సు చేశారని చెప్పారు. దీంతో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ రైల్వే వంతెన నిర్మాణానికి రూ.46 కోట్లు మంజూరు చేసిందన్నారు.

అధికారులు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి కాంట్రాక్టు సంస్థకు పనులు అప్పగించడంతో రైల్వే వంతెన పనులు ఈరోజు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనిని తిరిగి ప్రారంభించడం తనకు గర్వకారణంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులు, మంత్రులు, ఉన్నతాధికారుల సహకారంతోనే రైల్వే వంతెన పనులను తిరిగి ప్రారంభించగలిగామని పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన అభివృద్ధి పనులను పునఃప్రారంభించి, వాటిని వేగవంతం చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధిలో చరిత్ర సృష్టించింది నేడు ఆ చరిత్రను తిరగరాస్తున్నది తెలుగుదేశం పార్టీయేనని ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. రైల్వే వంతెన నిర్మాణ పనులను ఏడాదిలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు విధించిందని, అత్యంత ముఖ్యమైనదిగా భావించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ద్వారకామాయి కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు ఎమ్మెల్యే సూచించారు. రహదారి పనులన్నీ పూర్తయితే రాయదుర్గం పట్టణం మరింత అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలనతో అభివృద్ధి వికసించి, రాయదుర్గం నియోజకవర్గంలో పనులు పరుగులు పెడుతున్నాయని పేర్కొన్నారు. రాయదుర్గం అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ ఆశీర్వదిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి రాయదుర్గం పట్టణ ప్రజల తరపున ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి,మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత డైరెక్టర్ టశీకశాల హనుమంతు, సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజరి శివ, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కడ్డీపుడు మహబూబ్ బాషా, గాజుల వెంకటేశులు, బండి భారతి, ప్రశాంతి, సంపత్ కుమారి, విజయ్ కుమార్,యాలపుల వెంకటేశులు, బుదురు తిప్పేస్వామి, కెడిమి తిప్పేస్వామి,డబ్బిడి శివ,బంగి శంకర్, ఆనంద్, మలికార్జున,ధనర్జున, గుద్దిటి లోకేష్, నాయకుల తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రేకులకుంటలో ఘనంగా “ఆంగన్ కా ఉత్సవ్” కార్యక్రమంలో మంత్రి సవిత ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

**అంకుశం న్యూస్, బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ : 26** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న “సేవా సంకల్ప్ అభియాన్ -- ఆంగన్ కా ఉత్సవ్” కార్యక్రమంలో భాగంగా బుక్కరాయసముద్రం మండలం రేకులకుంట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి శ్రీమతి సవిత , శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సవిత, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలు, తల్లులతో మమేకమై, పిల్లలకు అందుతున్న పోషకాహారం, విద్య, ఆరోగ్య సేవలను పరిశీలించారు. పిల్లలతో కలిసి ఆటలు ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ. అంగన్వాడీ కేంద్రాలు కేవలం ఆహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా, పిల్లల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, మానసిక--శారీరక అభివృద్ధికి పునాది వేసే కేంద్రాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ పథకాలపై అర్హులకు అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి తల్లి, ప్రతి చిన్నారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, అంగన్వాడీ సిబ్బంది కృషి చేయాలని కోరారు. “మన అంగన్వాడీ -- మన బాధ్యత, మన పిల్లల ఆరోగ్యం -- మనందరి బాధ్యత” అనే సందేశంతో ప్రతి కుటుంబం అంగన్వాడీ కేంద్రాల సేవల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సీడీపీఓ, సూపర్‌వైజర్, మండల అధికారులు, స్వర్ణ గ్రామ సచివాలయ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది,



కూటమి నాయకులు, మహిళా నాయకులు, మహిళలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# 27న నిర్వహించే బీసీ గర్జన మహాసభ జయప్రదం చేయాలి- మాజీఎమ్మెల్యే సత్తి

బీసీ గర్జన పోస్టల్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సూర్య నారాయణ రెడ్డి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 26:** వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో బీసీ వర్గాల నేతలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తూ వారి అభివృద్ధికి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేశారని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. అనపర్తి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వెన్నుపోటు పార్టీ వంచన బీసీ గర్జన పోస్టర్ మాజీ ఎమ్మెల్యే సత్తి ఆవిష్కరించిన సందర్భంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈనెల 27న రాజమహేంద్రవరంలో నిర్వహించే బీసీ గర్జన మహాసభ జయప్రదం చేయాలని కోరారు. బీసీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పిస్తే నేడు కూటమి ప్రభుత్వం బీసీలను దారుణంగా వంచన చేస్తుందని చెప్పారు. బీసీల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు బీసీ గర్జన సభను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు), రంగంపేట మండల ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి (మురళి), పెదపూడి మండల కన్వీనర్ గుత్తుల రమణ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కొండేటి భీమేష్, రాష్ట్ర పోలింగ్ బూత్ కమిటీ ఇన్చార్జ్ బొడ్డు ముత్యాలరావు, నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, మాజీ ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి (పొలమూరు), బండారు శ్రీను, చింతా రామారావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, గుడాల మాచర రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రత లో పోలీసులులదే ముఖ్యపాత్ర కానిస్టేబుళ్ల దీక్షాంత పరేడ్‌లో మంత్రి సుభాష్

పోలీసులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా విధులు నిర్వహించాలి

క్రమశిక్షణ, సేవా దృక్పథంతో ప్రజలకు భద్రత కల్పించాలి






**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 26:** ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ 3వ బెటాలియన్, కాకినాడలో 2025-26 బ్యాచ్ రెండో బేసిక్ ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుల్ (రాజుూజ) దీక్షాంత పరేడ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా హాజరై పరేడ్‌ను పరిశీలించి సెల్యూట్ స్వీకరించిన సందర్భంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ తొమ్మిది నెలల కఠిన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 280 మంది పోలీస్ కానిస్టేబుళ్లకు అభినందనలు తెలిపారు. పోలీస్ ఉద్యోగం కేవలం ఉపాధి మాత్రమే కాదని, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు అంకితమయ్యే గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీసు సిబ్బంది నిజాయితీ, క్రమశిక్షణ, సేవా భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న విలువలు, నైపుణ్యాలు భవిష్యత్ సేవల్లో మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. కానిస్టేబుల్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించి డిప్యూటీ కమాండెంట్ స్థాయికి ఎదిగిన శ్రీ వానసెట్టి సుబ్బారావును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కృషి, పట్టుదల, అంకితభావంతో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఆయన ప్రయాణం నిరూపిస్తోందన్నారు. అనంతరం 3వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ కె.ఎన్. కుమార్ మాట్లాడుతూ, శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్లు పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేయాలని సూచించారు. శారీరక దృఢత్వంతో పాటు చట్టాలపై అవగాహన, ప్రజలతో మమేకమయ్యే తీరు, బాధ్యతాయుతమైన సేవా దృక్పథం పోలీసు ఉద్యోగంలో అత్యంత ముఖ్యమని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవడం ప్రతి పోలీసు సిబ్బంది ప్రధాన లక్ష్యంగా ఉండాలని, విధి నిర్వహణలో పారదర్శకత, నిజాయితీ, నిబద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను సేవా జీవితమంతా ఆచరిస్తూ ప్రజలకు భద్రత, భరోసా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్యాడెట్లకు బహుమతులు ప్రదానం చేశారు. పోలీసు బ్యాండ్, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం అధికారులు, శిక్షణ పూర్తి చేసిన కానిస్టేబుళ్లతో మంత్రి సుభాష్ ముచ్చటించి వారి భవిష్యత్ సేవలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ గరికపాటి, డిప్యూటీ కమాండెంట్లు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, శిక్షక బృందం, క్యాడెట్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పొడి చెత్త ఇవ్వండి.. లక్కీడ్రా కూపన్లు పొందండి: డీడీఓ శకుంతల పిలుపు



**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 26** ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలోని పొడి చెత్తను పంచాయతీకి అందించి, లక్కీ డ్రా కూపన్లు పొందాలని అనంతపురం డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీడీఓ) శకుంతల ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ప్రసన్నాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ‘దసరా ధమాకా-స్వచ్ఛ రథం’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీఓ శకుంతల మాట్లాడుతూ... గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. స్వచ్ఛ రథం వాహనం ద్వారా ప్రతి ఇల్లు తిరిగి, పొడి చెత్త సేకరణ మరియు పరిశుభ్రత ప్రాముఖ్యతపై ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. 10 కేజీలకు పైగా పొడి చెత్తను పంచాయతీకి అందించిన వారికి లక్కీ డ్రాలో పాల్గొనడానికి ప్రత్యేక కూపన్ ఇస్తామన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని చేపట్టిన ఈ వినూత్న అవకాశాన్ని గ్రామస్తులందరూ వినియోగించుకుని తమ ప్రాంతాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీఓ అశోక్ బాబు, పంచాయతీ కార్యదర్శులు హాజీవలి, మాధవి, నాయకులు పంజగల శ్రీనివాసులు, స్వర్ణ గ్రామం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప్ అభియాన్ ఆంగన్ కా ఉత్సవ్ కార్యక్రమంలో

# ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత





**అంకుశం న్యూస్,రాప్తాడు, సెప్టెంబర్:26** చెన్నేకొత్తపల్లిలో "సేవా సంకల్ప్ అభియాన్ -- ఆంగన్ కా ఉత్సవ్" కార్యక్రమంలో పాల్గొన్న రాప్తాడు ఎమ్మెల్యే సునీత. అంగన్వాడీ కేంద్రాలు కేవలం ఆహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా.పిల్లల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, మానసిక,శారీరక అభివృద్ధికి పునాది వేసే కేంద్రాలని ఎమ్మెల్యే అన్నారు. శనివారం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో నిర్వహించిన సేవా సంకల్ప్ అభియాన్ ఆంగన్ కా ఉత్సవ్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు యూనిఫామ్ చీరలు, అంగన్వాడీ సెంటర్ల పిల్లల కొరకు ప్రభుత్వం నుండి వచ్చిన ప్లేట్లు, గ్లాసులు, పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఖాళీగా ఉన్న అంగన్వాడీ సెంటర్లలో నూతనంగా ఎంపిక చేసిన హెల్పర్స్ కు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. గతంలో మౌలిక సౌకర్యాలు లేక ఇబ్బంది పడేవారమని, సునీతమ్మ చొరవ తీసుకున్న తర్వాతే ప్రాజెక్టు కార్యాలయంతో పాటు ప్రతి అంగన్వాడీ సెంటర్ లో మౌలిక సదుపాయాలు కల్పించారని, అసెంబ్లీలో తమ గౌరవాన్ని పెంచేలా మాట్లాడారని అంగన్వాడీ కార్యకర్తలు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తమ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని కోరగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలు, గర్భిణీలు, బాలింతలతో ఆమె మమేకమయ్యారు. "మన అంగన్వాడీ -- మన బాధ్యత.. మన పిల్లల ఆరోగ్యం -- మనందరి బాధ్యత" అనే సందేశంతో ప్రతి కుటుంబం అంగన్వాడీ కేంద్రాల సేవల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 3మండలాల అంగన్వాడీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. చిన్నపిల్లలకు మొదటి ముద్ద తినిపించి, తినడం నేర్పించేది, 'అ ఆ'లు దిద్దించి అక్షరాల వైపు నడిపించేది అంగన్వాడీలేనన్నారు. వారంతా పిల్లలను ఒక తల్లి లాగా చూసుకుంటారని కొనియాడారు. లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సేవలు, పథకాలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత వారి పై ఉందనీ రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ, వ్యక్తం చేశారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం





రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

ప్రజల సమస్యలపై పోలీసులు చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా, వ్యవహరించాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 26:-** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన పాసింగ్ అవుట్ పెరేడ్" రాజ్బూజ ,నా బ్యాచ్ 2025-26 కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... పోలీస్ బాధ్యతలు చేపట్టే అభ్యర్థులు ఇప్పటివరకు విద్యావంతులుగా ఉండి నేటి నుంచి పోలీస్ సేవల్లోకి రావడం అభినందనీయమన్నారు. ఖాకీ యూనిఫార్మ్ అధికారంతో పాటు బాధ్యతను ఇచ్చిందని శిక్షణార్థులందరూ తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. పోలీసు బాస్ ఎవరు అంటే రోడ్డు మీద విధులు నిర్వహించే పోలీసు అని ప్రతిసారి గర్వంగా చెబుతుంటానన్నారు.

రోడ్డు మీద కనిపించే ప్రభుత్వ ప్రతినిధులు మీరేనని మీ ప్రవర్తన ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు.



అన్ని ఉద్యోగాలకు వేళలు ఉంటాయని పోలీసులకు నిరంతరం బాధ్యత మాత్రమే ఉంటుందన్నారు. ప్రమాదాలకు ఎదురు వెళ్లి విధులు నిర్వహించేవారు పోలీసులు...పోలీసులు రక్షణ కల్పిస్తూ కాపలా కాస్తున్నారు కాబట్టే మనం పండుగలు చేసుకుంటూ హాయిగా నిద్రపోతున్నామన్నారు. ఎంతోమంది పోలీసులు త్యాగాలు చేయడం వల్ల నేడు సమాజం ప్రశాంతంగా ఉందన్నారు. పోలీసులను చూసి రౌడీలు భయపడాలని ప్రజలు ప్రతి యూనిఫార్మ్ వెనుక ఓ మంచి పోలీసు ఉన్నాడన్నది గుర్తించే విధంగా పోలీసులు సమాజానికి బాధ్యతగా సేవ చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ పెరిగిపోతుందని ప్రతి ఒక్కరు టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని నేరస్తులు మిమ్మల్ని చూసి భయపడేలా పనిచేయాలన్నారు. పోలీస్ లు నిరంతరం అప్డేట్ అవుతూ మానవత్వంతో బాధ్యతతో పనిచేసి మిమ్మల్ని ఈ స్థాయికి తీసుకురావడానికి కష్టపడిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. యూనిఫార్మ్ ఓ నమ్మకం, బాధ్యత ను కల్పిస్తుంది బాధితులకు నమ్మకం కల్పించే విధంగా మన ప్రాంతానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద బ్యాచ్ అనంతపురం నుంచి పాసింగ్ ఔట్ జరగడం తమకెంతో గర్వంగా ఉందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మీరు ఇకనుంచి తమదైన శైలిలో విధులు నిర్వహించి ఉన్నతాధికారుల మన్ననలు పొందాలన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ....

తొమ్మిది నెలల పాటు శిక్షణను పూర్తి చేసుకుని విధుల్లోకి ప్రవేశిస్తున్న పోలీసులకు అభినందనలు తెలిపారు. నేటి నుంచి శిక్షణార్థులకు బాధ్యతలు ఉంటాయని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలన్నారు. పోలీసులుగా ఎంపికైన వారందరూ క్రమశిక్షణతో ఉన్నతాధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ మీకు మీ కుటుంబానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్ ,పిటిసి ప్రిన్సిపల్ సుప్రజ, ట్రైనింగ్ ఆర్ఐలు, ట్రైనింగ్ ఆర్ఎస్ఐలు, ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, వీఐపీలు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది, శిక్షణార్థుల కుటుంబ సభ్యులు, అసోసియేషన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం






**పుట్టపర్తిలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం**

**జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు విస్తృత వైద్య సేవలు**

**అంకుశం న్యూస్ పుట్టపర్తి,సెప్టెంబర్,26:** నిరంతరం సమాజ హితం కోసం శ్రమిస్తూ, బిజీ జీవనశైలి కారణంగా స్వంత ఆరోగ్యాన్ని పక్కనపెట్టే జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పుట్టపర్తిలోని సాయి ఆరామం ఫంక్షన్ హాల్లో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. శనివారం ఉదయం గణేష్ సర్కిల్ లోని సాయి ఆరామం నందు నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యులు మొత్తం 456 మంది పాల్గొని ఉచిత వైద్య సేవలు పొందారు.

### అగ్రగామి వైద్య సంస్థల భాగస్వామ్యం

ఈ మెగా వైద్య శిబిరంలో దేశంలోనే పేరుగాంచిన ప్రముఖ వైద్య సంస్థల నుంచి నిపుణులైన వైద్య బృందాలు పాల్గొని జర్నలిస్టులకు సేవలు అందించాయి. వైదేహి హాస్పిటల్ (బెంగళూరు),స్విమ్స్ (రాం×మీా - తిరుపతి),బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ప్రజ్ఞా క్యాన్సర్ ఇన్స్టిట్యూట్,×హీూ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) స్టేట్ అసోసియేషన్ మరియు-ూాచీూ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్యులు,సమగ్ర వైద్య పరీక్షలు -- గణాంకాలు వివిధ విభాగాలకు చెందిన సూపర్ స్పెషాలిటీ, స్పెషాలిటీ వైద్య నిపుణులు రోగులను క్షుణ్ణంగా పరిశీలించి ఉచితంగా మందులు, అవసరమైన వారికి తదుపరి చికిత్సపై తగిన సలహాలు అందించారు.

### శిబిరంలో నిర్వహించిన ముఖ్యమైన పరీక్షల వివరాలు...

జనరల్ మెడిసిన్ 106,ల్యాబ్ పరీక్షలు 128,క్యాన్సర్ స్క్రీనింగ్ 110, ఈక్యూజీ (జుజ+)78,కంటి పరీక్షలు 98,జనరల్ సర్జరీ 88,2ఱ ఎకో 56, అస్థిపంజర/ఎముకల వైద్యం 56,చర్మ వ్యాధుల వైద్యం 54,దంత వైద్యం 45,నరాల వైద్యం34,శ్వాసకోశ వైద్యం 32,క్యాన్సర్ స్క్రీనింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ప్రస్తుత కాలంలో ప్రాణాంతకంగా మారుతున్న క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఈ శిబిరంలో ప్రత్యేకంగా క్యాన్సర్ స్క్రీనింగ్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. అహర్నిశలూ వార్తల సేకరణలో నిమగ్నమయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, ప్రభుత్వం అందించే ఇటువంటి ఉచిత వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకుని నిరోగిగా జీవించాలని అధికారులు మరియు వైద్య నిపుణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,డిఎండహెచ్ఓ ఫైరోజా బేగం,డిసిహెచ్ఎస్ కాంతి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,వైద్యులు,వైద్య ఆరోగ్య సిబ్బంధి తధితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27 న ఉద్యోగులు తలపెట్టిన "చలో విజయవాడ"కు అనుమతి లేదు

జిల్లా ఎస్పీ పి.జగదీష్

చలో విజయవాడ" కార్యక్రమానికి వెళ్లకుండా సహకరించాలని విజ్ఞప్తి




**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 26** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నోషనల్ ఇంక్రిమెంట్లు, మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రయోజనాలు, ప్రమోషన్ అవకాశాలు, +ూ చీశీ.11 రద్దు, తదితర డిమాండ్లతో ఈనెల 27 వ తేదీన చలో విజయవాడ పిలుపుతో విజయవాడలో ధర్నా చేస్తున్నట్లు సమాచారం ప్రభుత్వ ఉత్తర్వులు, అధికారుల ఆదేశాలను ఉల్లంఘించి అనుమతి లేని కార్యక్రమానికి వెళ్లే ఉద్యోగులపై నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జగదీష్ స్పష్టం చేశారు. ఈనేపథ్యంలో...స్వర్ణ గ్రామ మరియు స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, అనుమతి లేని చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా సహకరించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

## అనంతపురం నగర కార్పొరేషన్ మేయర్‌గా దళిత, గిరిజన వర్గాలకు కేటాయించాలి!

అన్ని రాజకీయ పార్టీలకు, డాక్టర్ పోతుల నాగరాజు



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 26** రాష్ట్రములో జరగ బోయే స్థానిక ఎన్నికలలో అనంతపురం నగర మేయర్ స్థానం, దళిత, గిరిజన వర్గాలకు కేటాయించాలి అని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ూూ ) వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు, అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు అనంతపురం నగర చరిత్రలోఇప్పటి వరకు నగర మేయర్ల గా దీజ, ూజ, మైనార్టీ వర్గాల కు చెందిన వారు పని చేశారు. వారు వారి శక్తి మేరా నగర అభివృద్ధి కోసం పని చేయడం జరిగింది. అందుకే ఇప్పుడు జరిగే ఎన్నికలలో చదువు కొన్న నిజాయితీ గా ప్రజలకు సేవ చేయాలని తపన ఉన్న దళిత వర్గానికి కానీ, గిరిజన వర్గానికి చెందిన వారికీ కేటాయించి నగర అభివృద్ధి ప్రభుత్వం, రాజకీయ పార్టీలు సహకారం అందించి, అనంతపురం నగర కార్పొరేషన్ కు మొదటి సారి దళిత, గిరిజన వర్గంకు అవకాశం ఇవ్వండి అని డాక్టర్ పోతుల నాగరాజు తెలిపారు పార్టీలు ముందుకు రాక పోతే రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నగరంలో దళిత, గిరిజన, బలహీన వర్గాలతో కలసి మేయర్ అభ్యర్థి గా నిలపడానికి కూడా నిర్ణయం తీసుకొంటాము అని తెలియ చేస్తున్నాము.ఈ వర్గాలకు చెందిన అభ్యర్థి ని ఎవరు ప్రకటించిన రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ద్వారా 25 వేల ఓట్లు ఆ అభ్యర్థి గెలుపు కోసం వేయిస్తాం ఇంటి ఇంటికి ప్రచారం చేపట్టి గెలుపుకి కృషి చేస్తాం అని డాక్టర్ పోతుల నాగరాజు అన్నారు.


## రైతుల అనుమానాలు నివృత్తి చేయాలి

**రెజోనియా కంపెనీ టోల్ ఫ్రీ నెంబర్‌ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**




**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 26 :** జిల్లాలో భారీ ఎత్తున ప్రారంభమైన విద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించి రైతులకు ఎటువంటి అపోహలు లేకుండా ప్రత్యేకంగా టోల్ ఫ్రీనెంబర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలోని విద్యుత్ ఉత్పత్తిని వివిధ ప్రాంతాలలోని గ్రిడ్‌లకు అనుసంధానించేందుకు హైపవర్ ట్రాన్స్‌మిషన్ లైన్ నిర్మాణం సాగుతోంది. ఈ పనులను రెజోనియా కంపెనీ చేపట్టగా, సదరు కంపెనీతో రైతులు తమతమ సందేహాలను నేరుగా కంపెనీతో చర్చించే విధంగా ఒక హాట్‌లైన్ టోల్ ఫ్రీనెంబర్‌ని ఏర్పాటు చేశారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో హాట్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్‌ని (1800 309 4401) రెజోనియా కంపెనీ ప్రతినిధులతో కలసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాలా వరకు ట్రాన్స్‌మిషన్ టవర్ నిర్మాణాలు సాగుతున్న ప్రాంతాల్లోని రైతులు వివిధ సందేహాలతో సతమతమవుతున్నారని, వారి సందేహాలు నివృత్తి కోసం ఈ హాట్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ ఎంతో దోహదపడుతుందన్నారు. హాట్‌లైన్ నెంబర్ వల్ల మధ్యలో ఎటువంటి దళారులు లేకుండా నేరుగా రైతులు సదరు కంపెనీతో మాట్లాడేందుకు వీలవుతుందన్నారు. ఇదొక మంచి పరిణామమన్నారు. అనంతపురం జిల్లాలో, రాయలసీమ జిల్లాలలో రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్స్ కి చాలా అవకాశాలు ఉన్నాయని, చాలావరకు ట్రాన్స్‌మిషన్ లైన్స్ బాగా ముందుకు వచ్చినట్లయితేనే సోలార్, విండ్, బ్యాటరీ స్టోరేజ్ అన్నీ కూడా జిల్లాలో ఇంకా పెంచడానికి అవకాశాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా రెజోనియా ప్రాజెక్టు హెడ్ గిరిప్రసాద్ మాట్లాడుతూ కర్నాటక నుంచి అనంతపురం జిల్లా మీదుగా కడపజిల్లా సీకే దిన్నెవరకు తమ ట్రాన్స్‌మిషన్ లైను పనులు సాగుతున్నాయని మా కంపెనీ పరిధిలో దాదాపు 40 వేలమంది వరకు రైతులు ఉంటారని, వారికి ఉపయోగపడే రీతిలో ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ని ఏర్పాటు చేశామన్నారు. ఈ నెంబర్ సోమవారం నుంచి శుక్రవారం వరకు పనిదినాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందన్నారు. రైతులు తమకు ఎటువంటి అపోహలు ఉన్నా ఈ నెంబర్‌కి కాల్ చేసి తమతమ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓడబ్ల్యు మేనేజర్ వినోద్, సీఎస్ఆర్ మేనేజర్ కృతిక లక్ష్మి, ఎక్స్‌క్యూజన్ మేనేజర్ జైకుమార్, రెజోనియా కంపెనీ ప్రతినిధి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే మన ఆరోగ్యానికి పూర్తి భద్రత- మలేరియా (జోన్-2)అధికారి గుర్రెడ్డి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 26:** వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకర వ్యాధులను అరికట్టవచ్చని జోనల్ మలేరియా (జోన్-2) అధికారి డాక్టర్ తాడిరామ గుర్రెడ్డి అన్నారు. ఫ్రైడే - డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామవరం, కుతుకులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి, నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా వ్యాప్తిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో నీటి నిల్వలను శుభ్రం చేయాలని, కూలర్లు, పూలకుండీలు, పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ పి. శ్రీనివాసరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ బిషప్, రామవరం వైద్యాధికారి డాక్టర్ మీనాక్షి, కుతుకులూరు వైద్యాధికారి డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.